రామాయంపేట బీసీ కాలనీలో బస్తీబాట



నవ తెలంగాణ- రామాయంపేట

ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మున్సిపాలిటీ పాలకవర్గం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమం నిర్విరామంగా సాగుతోంది. రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, స్థానిక కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు పాలకవర్గం ఆధ్వర్యంలో బీసీ కాలనీలో బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నాలుగో వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు, టీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 3 జనవరి 2023

కనీస వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధి



ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య

నవతెలంగాణ-కొండపాక

గ్రామాలలో కనీస వసతులు కల్పించడంతో అభివృద్ధి సాధిస్తాయని ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అన్నారు. మండలంలోని మర్పడగలో సీసీరోడ్డు, డ్రైనేజ్ పనులను సర్పంచ్ ఏమల్ల రజిత రాజిరెడ్డి ఎంపీటీసీ సభ్యులు పత్తి ఆంజనేయులుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి కషి చేస్తుందన్నారు. కనీస వసతుల కల్పన ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు పట్టిందన్నారు. మంత్రి హరీష్ రావు కషితో రెండు కోట్ల 50 లక్షల రూపాయల పనులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో రాంపల్లి సర్పంచ్ చిట్కుల లతా సురేందర్ రెడ్డి , ఉప సర్పంచ్ దెబ్బేట యాదగిరి, వార్డ్ మెంబర్ శ్రీకాంత్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏమల రాజిరెడ్డి, మల్లికార్జున్, గ్రామ అధ్యక్షులు చెల్లపురం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మామిండ్ల రేణుకకు డాక్టరేట్



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని రంగధాంపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల రేణుకకు ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను అందించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తిచేసి, అదే విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ సూర్యా ధనుంజయ పర్యవేక్షణలో 'ప్రజాశక్తి పత్రికా- సాహిత్య సేవ' అనే అంశం మీద పీహెచ్‌డీ పూర్తి చేశారు. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ, ఇద్దరు పిల్లల్ని కష్టపడి చదివించిన బాలనర్సయ్య చిన్న కూతురు డాక్టరేట్ సాధించినందుకు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రేణుక ప్రస్తుతం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో పీజీటీ తెలుగు టీచర్‌గా పని చేస్తున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ- రామాయంపేట

పీఆర్టీయూ తెలంగాణ అసోసియేషన్‌కు సంబంధించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను రామాయంపేట మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ మనస్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మర్రిపల్లి నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శి లోలాకపురి సారా సురేష్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బత్తుల ఆశయ్య,ప్రమోద్, శ్రీనివాస్, కవిత, వేణుగోపాల్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు



నవ తెలంగాణ-గజ్వేల్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి జెడ్పీటీసీ పి.మల్లేశం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్ సీట్లు గెలుచుకొని కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రధాని కావడంతో దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందు ఉంటాయన్నారు.

అప్పుల బాధతో గిరిజన రైతు మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం బంగారులొద్ది తండాకు చెందిన గిరిజన రైతు అప్పుల బాధ తట్టుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై తాండ్ర వివేక్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... వంకడోతు రాజునాయక్(45) తండ్రి భాజ్యానాయక్ తనకున్న 32 గుంటల పొలంలో పత్తి సాగు చేశాడు. అప్పులు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టాడు. పంట దిగుబడి సరిగా రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో కూతురు వివాహం కూడా చేశాడు. దీంతో అప్పులు ఎక్కువై కుటుంబం గడవడానికి కరీంనగర్ వెళ్లి ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల తన భార్యతో గొడవ పట్టాడు. ఆదివారం కరీంనగర్ నుంచి ఇంటికి వచ్చి, రాత్రి సమయంలో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కొడుకు వాంక డోతూ లాల్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీవీఎం పనిచేయక ప్రయాణికులకు ఇబ్బందులు

సమయపాలన పాటించని ఆర్టీసీ డ్రైవర్లు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం-ధర్మారం వైపుగా వెళ్లే ఆర్టీసీ బస్సు టీవీఎం మెషీన్ పని చేయడం లేదు. రోడ్డు మార్గ మధ్యంలోని బస్సును ఆపి ప్రయాణికులను ఇబ్బందికి గురిచేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ప్రయాణికులు, విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బస్సు డిపో నుంచి బయటకు వచ్చే సమయంలోనే టీవీఎం మెషీన్ సరి చూసుకోకుండా... ఇలా ప్రయాణికులను ఇబ్బంది గురి చేయడంపై మండిపడ్డారు. ఈ విషయమై కండక్టర్ షరీఫ్‌ను విద్యార్థులు ప్రశ్నించగా అతను ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కండక్టర్ షరీఫ్ తన ప్రవర్తన మార్చుకోవాలన్నారు. ఆర్టీసీ చేసిన తప్పుకు ప్రయాణికులు, విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రయాణికులు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమయపాలన పాటించి బస్సును పంపించాలని కోరారు.

ప్రభుత్వ ఆస్తిని అమ్ముతుండ్రు?

- మండల పరిషత్ దుకాణ సముదాయం మెట్ల కింద వెలసిన షెటర్లు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి అమ్ముకున్నారని ఆరోపణలు

నవ తెలంగాణ- రామాయంపేట

ప్రజలకు సేవ చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి రామాయంపేటలో యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంచే చేను మేసిన చందంగా కాపాడాల్సిన వారే ప్రభుత్వ స్థలంలో దగ్గరుండీ షెటర్లు నిర్మాణాలు చేయిస్తున్నారని స్థానికులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే... రామాయంపేట పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో పాత నేషనల్ హైవే రోడ్డుకు పది సంవత్సరాల క్రితం పుట్టి విజయలక్ష్మి ఎంపీపీగా ఉన్నప్పుడు 25 దుకాణ సముదాయాల నిర్మాణం చేపట్టారు. అప్పుడు ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించారు. 2017లో ఎంపీపీగా విజయలక్ష్మి ఎన్నికైన తర్వాత పాత హైవే రోడ్డుకు, సిద్ధిపేట రోడ్డుతో పాటు ఎంపీపీ కార్యాలయ ఆవరణలో 80 దుకాణాలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడానికి నిర్ణయించారు. ఆసక్తి గలవారి నుంచి రూ.ఐదు వేల ఫీజు నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించారు. 80 దుకాణాలకు మొత్తం సుమారు 600 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా డ్రా కార్యక్రమం నిర్వహించారు. 600 దరఖాస్తుదారులలో 80 మంది డ్రా పద్ధతి ద్వారా దుకాణాలను గెలుపొందారు. సుమారు 400కుపైగా దరఖాస్తుదారులు నిరుత్సాహంతో వెనుదిరిగారు. డ్రాలో దుకాణాలు గెలుపొందిన వారి నుంచి రూ.2.50 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు వసూలు చేసి నిర్మాణాలు పూర్తి చేసి దుకాణాలను కేటాయించారు.

ప్రకటనలు లేని మెట్లకింద దుకాణాల నిర్మాణం

మండల పరిషత్ ఆవరణలో నిర్మించిన 80 దుకాణాల కేటాయింపు పారదర్శకతతో జరిగిన డ్రాలో దుకాణాలు గెలుపొందిన వారు సంతోషించారు. ధరల దుకాణాల గెలవలేని వారు దరఖాస్తు ఫీజు రూ.5 వేలు వదిలేసుకుని నిరుత్సాహంతో వెనుదిరిగారు. 80 దుకాణాల సముదాయం నిర్మాణం చేసేటప్పుడు ఆరు స్థలాలలో మెట్లను నిర్మించారు. మెట్ల కింది భాగంలో ఉన్న స్థలాన్ని ఎవరికి కేటాయించలేదు. ఆ స్థలంలో నిర్మాణాలు చేస్తున్నట్టు ఆనాడు ప్రకటనల్లో కూడా తెలుపలేదు. ఇప్పుడు ఒక దుకాణం నిర్మాణం పూర్తి కాగా, మరో దుకాణం నిర్మాణంలో ఉంది. ప్రతిరోజు ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల పరిషత్ కార్యాలయానికి వెళుతున్నారు... వస్తున్నారు. వారి కళ్ల ముందే నిర్మాణాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ప్రభుత్వ స్థలాన్ని అమ్ముకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో మరో నాలుగు దుకాణాలకు ఎసరు?



రామాయంపేట మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన 80 దుకాణాల సముదాయాలకు ఆరు స్థలాల్లో మెట్లు నిర్మించారు. రెండు మెట్ల కింది భాగంలో దుకాణాల నిర్మాణం జరగగా, మరో నాలుగు మెట్ల కింద స్థలంపై స్థానిక నాయకుల కన్ను పడ్డట్టు తెలుస్తుంది. త్వరలోనే ఈ నాలుగు మెట్ల కింది భాగంలో కూడా ఎలాంటి ప్రకటన లేకుండా నిర్మాణాలు ప్రారంభం అవుతాయని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.



చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఎలాంటి ప్రకటనలు లేకుండా మండల పరిషత్ దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామాయంపేట ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. గతంలో నిర్మాణం చేపట్టిన వారికి హెచ్చరికలు కూడా జారీ చేశామని, తిరిగి నిర్మాణం చేపట్టిన వారిపై అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అందుబాటులోకి బస్తీ దవాఖాన

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- కాళ్లకుంట కాలనీలో బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి





నవ తెలంగాణ - సిద్దిపేట

బస్తీ ప్రజల సుస్తీ నయం చేయడానికే బస్తీ దవాఖానలను అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 11వ వార్డు కాళ్లకుంట కాలనీలో బస్తీ దవాఖానను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళ్లకుంట కాలనీ బస్తీ దవాఖానలో అన్నీ రకాల సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. సిద్దిపేటలో వెయ్యి పడకల ఆసుపత్రి త్వరలోనే అందుబాటులో రానున్నదన్నారు. రాబోయే రోజుల్లో గుండె, క్యాన్సర్, కిడ్నీ వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి మనిషికి కరోనా తర్వాత 10 కిలోల బియ్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నదన్నారు. సంక్రాంతి పండుగ తరువాత ఇంటి అడుగుజాగలో ఇళ్లు కట్టుకునే వారికి రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ బస్తీ దవాఖానను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 21, 3వ వార్డులలో బీటీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందు వరుసలో గజ్వేల్

నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో జాలిగామ బైపాస్ రోడ్డు లక్ష్మీ ఇండస్ట్రీ ఆయిల్ మిల్లు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఒకప్పటి గజ్వేల్ అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండటం ఇక్కడి నుంచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉండటం వలన గజ్వేల్ దశ దిశ మరిందన్నారు. గజ్వేల్ ప్రజలు తలరాత మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదన్నారు. గజ్వేల్ ప్రాంతాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యతతో కూడిన ఆయిల్ సరుకులను ఉత్పత్తి చేయాలని సూచించారు. గజ్వేల్ నియోజకవర్గంలో చిన్నతహార పెద్ద పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ జలాశయాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి , తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ,జడ్పీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ జకీ, ఆత్మకమిటి చైర్మన్ ఉడేం కష్టా రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, భారత రాష్ట్ర సమితి గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండే మధు , గజ్వేల్ పట్టణ అధ్యక్షులునవాజ్ మీరా, స్థానిక,కౌన్సిలర్లు, ఆయా కమిటీల డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని సర్పంచ్ శ్రీనివాస్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ భక్తి వెంకటయ్య అన్నారు. సోమవారం మోతె గ్రామ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్‌తో కలిసి డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యెస్.ఓ భాస్కర్, తహశీల్దార్ వీరేశం, ఎమ్.ఈ.ఓ ప్రభుదాస్, హెచ్.ఎమ్ అబ్రాహాం,ఉప సర్పంచ్ మనసా రంజిత్,వార్డ్ మెంబర్ మాయస చంద్రం,గ్రామ పెద్దలు అల్వాల్ బుచ్చులు ,స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

రుణాలను సద్వినియోగం చేసుకోండి



నవ తెలంగాణ-రామాయంపేట

సహకార సంఘం నుంచి రైతులకు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం తెలిపారు. సోమవారం పీఏసీఎస్ పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన కొమ్మిడి బాపురెడ్డికి పౌల్ట్రీ నిర్మాణం కోసం రూ.16 లక్షలు మంజూరు కాగా, మొదటి విడతగా రూ. 8 లక్షల 7 వేల 500 రూపాయలను పీఏసీఎస్ చైర్మెన్ బాదే చంద్రం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నుండి ఎన్నో రకాల రుణాలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక రుణాలు, స్వల్పకాలిక రుణాల తో పాటు ఎడ్యుకేషన్ రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

పంచలోహ విగ్రహాల బహూకరణ



నవ తెలంగాణ-రామాయంపేట

రామాయంపేట పట్టణంలోని వేంకటేశ్వర ఆలయానికి పంచలోహ ఉత్సవ విగ్రహాలను రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ బహూకరించారు. సోమవారం ప్రత్యేకంగా తయారు చేయించిన విగ్రహాలను ఆలయ పూజారులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

రామాయంపేట నూతన ఎస్ఐగా రంజిత్



నవ తెలంగాణ-రామాయంపేట

రామాయంపేట నూతన ఎస్ఐగా సోమవారం రంజిత్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామాయంపేట ఎస్సైగా విధులు నిర్వహించిన రాజేష్ కామారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. కామారెడ్డి జిల్లా పిట్లం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రంజిత్ రామాయంపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ రంజిత్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వానికి పత్రికలు మార్గదర్శకంగా నిలవాలి







- ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు
- నవతెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వానికి వార్తాపత్రికలు మార్గదర్శకంగా నిలవాలని, తాము అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రజల అభిప్రాయాలను అందించాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నవ తెలంగాణ 2023 నూతన క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ ప్రతినిధులు సాకి ఆనంద్, లక్ష్మీ రాజ్యం పాల్గొన్నారు.

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రజల సమస్యల కోసం నిరంతరం నవ తెలంగాణ పత్రిక ప్రజల గొంతుకగా పని చేస్తోందని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో నవ తెలంగాణ పత్రిక 2023 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వార్తల ద్వారా నిజాన్ని నిర్భయంగా ప్రజా సమస్యలపై రాస్తున్న పత్రిక నవ తెలంగాణకు మంచి పేరు ఉందన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి నవ తెలంగాణ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామ్, ఎస్ఐ శేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోముల శ్రీకాంత్, చిట్యాల శ్రీనివాస్, ప్రవీణ్, సర్పంచ్ రమేష్, కో ఆప్షన్ సభ్యుడు ఖాలేద్,ఉప సర్పంచ్ బయన్న, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేయడంలో నవతెలంగాణ మేటి

నవ తెలంగాణ-రామాయంపేట

ప్రజలను చైతన్యం చేయడంలో నవతెలంగాణ పత్రిక మేటి అని రామాయంపేట చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం రామాయంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నవతెలంగాణ 2023 క్యాలెండర్‌ను సీఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం సమాజంలోని వార్తలతో పాటు సమస్యలను ఆవిష్కరిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తుందని అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస శర్మ, జిల్లా కోశాధికారి పూడెం దేవరాజు, నవ తెలంగాణ విలేకరి, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, చిన్న శంకరం పేట నవ తెలంగాణ విలేకరి రవీందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

న్యాయస్థానం ముందు అందరూ సమానులే



నవ తెలంగాణ-మెదక్‌టౌన్

న్యాయస్థానం ముందు అందరూ సమానులేనని, నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ బుయన్ అన్నారు. ఏ పౌరుడు ఆర్థిక కారణాల వల్లగాని, మరే ఇతర కారణాల వల్లగాని న్యాయాన్ని పొందే అవకాశాలను కోల్పోకుండా ఉచిత న్యాయ సహాయం పొందడం కోసం తెలంగాణలో నూతనంగా ఏర్పడిన 23 జిల్లాలలో జిల్లా న్యాయ సేవా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోమవారం ఉదయం వర్చువల్ విధానంలో జిల్లా న్యాయ సేవాసంస్థల సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు మెరుగైన న్యాయ సేవలందించేందుకు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా 25 సంవత్సరాల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నామన్నారు. నేడు జిల్లాలలో ఏర్పాటు చేస్తున్న న్యాయ సేవా సంస్థల సేవలను పేదలు ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి లక్ష్మి శారద మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థ ద్వారా సామాన్యులకు న్యాయ సేవలందించడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి 3 లక్షలలోపు ఆదాయం గల వారికి ఉచిత న్యాయ సేవలందించేందుకు న్యాయవాదిని ఏర్పాటు చేశామన్నారు. స్వతహాగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని పేదవారికి న్యాయవాదులను ఏర్పాటు చేయడం, వారికి న్యాయపరమైన హక్కులు, సేవలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగించేందుకు న్యాయ సేవ సంస్థ ద్వారా క్షేత్ర స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు జిల్లా న్యాయసేవా సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం కోర్టు సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవ సంస్థ భవనంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు న్యాయవాదులు రక్తదానం చేశారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ప్రథమశ్రేణి జ్యుడిషయల్ మేజిస్ట్రేట్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రీటాలాల్ చాంద్, జూనియర్ సివిల్ జడ్జి కల్పన, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫైజల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవ తెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును సోమవారం రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 2023 నూతన సంవత్సర సందర్భంగా అన్ని శుభాలు కలగాలని రాష్ట్రం మరింత అభివద్ధిలో ముందుకు పోవాలని కోరుకోవడం జరిగిందన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివద్ధి కోసం కషి చేయాలని కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై తిరిగి గులాబీ జెండా ఎగురవేయడానికి మేమంతా శక్తివంతం లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన 2023 సంవత్సరం నవ తెలంగాణ క్యాలెండర్‌ను సోమవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రమణకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తోందన్నారు. నవతెలంగాణ దినపత్రిక నిబద్ధత కలిగిన పత్రిక అని, ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందుంటోందని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపడంలో నవతెలంగాణ పాత్ర కీలకంగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో నవ తెలంగాణ రీజినల్ మేనేజర్ రేవంత్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా డెస్క్ ఇన్‌చార్జి హన్మకొండ జంగయ్య, మెదక్ ప్రాంతీయ ప్రతినిధి ఎం.కృష్ణ, సంగారెడ్డి రిపోర్టర్ బాల్‌రాజు, యాడ్స్ సంగారెడ్డి డివిజన్ ఇంచార్జి శ్రీనివాస్, కొండాపూర్ రిపోర్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మునిపల్లి

సదాశివపేట నుంచి ఆత్మకూర్, బాబిల్గాం మీదుగా మల్లారెడ్డిపేట, బూసారెడ్డిపల్లి వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించడం పట్ల మునిపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శశి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శశికుమార్ మాట్లాడుతూ చాలా రోజుల నుంచి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజల ఇబ్బందుల్ని చూచి వారి సౌకర్యార్థమై ఈ మార్గంలో బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్, కండక్టర్‌ను శాలువాతో సన్మానించారు.





నవతెలంగాణ 2

సంగారెడ్డి

మంగళవారం 03 జనవరి 2023

అదనపు కలెక్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైద్యనాథ్

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలకు సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్ సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు ఏవిజికె ప్రసాద్, కోశాధికారి డాక్టర్. సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సంఘ సభ్యులు అంజలి, సారిక, స్వాతి, నెలవంక మరియు పుష్పరాణి తదితరులు ఉన్నారు.



నేడు గీతం యూనివర్సిటీలో టీఎస్‌పీఎస్సీ పరీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి

టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (సీడీపీఓ, అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ ఆఫ్ వేర్హౌస్) పోస్టుల నియామకాలకు నేడు జిల్లాలోని పఠాన్ చెరు మండలం, రుద్రారంలో గల గీతం యూనివర్సిటీ లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:00గంటల వరకు రెండు సెషన్స్‌లో పరీక్షలు ఉంటాయన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం పరీక్షకు 9:15 గంటల తరువాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని, అదే విధంగా మధ్యాహ్నం 1:45 గంటల తరువాత అనుమతించరని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని, పరీక్ష ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ సూచించారు.



ఘనంగా ముక్కోటి ఏకాదశి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని ఆల్విన్ కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మండల పరిధిలోని లక్డారం గ్రామంలో గల అత్యంత పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయాలలోని ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే దంపతుల ను ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సర్పంచులు సువర్ణ మాణిక్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు, మండలాధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.



డీసీసీబీ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జహీరాబాద్

డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో ముద్రించిన-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2003లో రైతులందరికీ లాభం చేకూరాలని.. మంచిగా దిగుబడి వచ్చి.. బ్యాంకులో తీసుకున్నటువంటి రుణాలను తిరిగి చెల్లించాలన్నారు. దీంతో బ్యాంకు కూడా అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో -జహీరాబాద్ డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ అభినవ్ , బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ కుమార్, కేతకి సంగమేశ్వర టెంపుల్ ఝరసంగం మాజీ చైర్మెన్ నర్సింహా గౌడ్, ఈదులపల్లి సర్పంచ్ బస్వరాజు పాటిల్, సొసైటీ సీఈఓ కేశవ రెడ్డి, శ్రీశైలంలు పాల్గొన్నారు.

ఎర్రకుంటను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఎర్రకుంట చెరువుకట్ట మరియు తూము స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి తహసిల్దార్, ఇరిగేషన్, మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట తారా కళాశాల వెనుక వున్న ఎర్రకుంట చెరువు కట్ట మరియు తూము స్థలాన్ని రియల్ ఎస్టేట్ దళారులు నకిలీ పత్రాలు సృష్టించి గత కొన్ని రోజులుగా కబ్జాకు ప్రయత్నిస్తున్నారన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుని విలువైన ఎర్రకుంట చెరువుకట్ట స్థలాన్ని కాపాడాలన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ కార్యకర్త కృష్ణ కుటుంబానికి బొల్లారం మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శివసాయి సోమవారం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శివసాయి మాట్లాడుతూ.. తాను అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కృష్ణ బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు టిఫిన్ భోజనాలు ఏ సమయంలోనైనా ఏర్పాటు చేసేవాడని, చాలా యాక్టివ్‌గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవాడన్నారు. కృష్ణ మృతి తమకు తీవ్రలోటు అని అందుకే తనవంతు సాయంగా సాయం చేశానన్నారు. ముందు మరింత సాయం అందజేస్తానన్నారు.



గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-ఝరాసంగం

గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని.. గ్రామాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్ళేందుకు తనవంతు కృషి చేస్తున్నానని ఎంపీటీసీ సంగీత గుండప్ప అన్నారు. మండలంలోని ఏల్గోయి గ్రామపంచాయతీలోని బీసీ వాడలో ఎంపీటీసీ నిధుల కింద డ్రైనేజీ కాలువ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ వాడలో డ్రయినేజీ కాలువ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. నేటితో సమస్య తొలగిపోతుందన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, కార్యదర్శి దన్‌రాజ్ వార్డు సభ్యులు మొనేశ్వర్, అంజాద్, రామయ్య, ప్రబు,వీరన్న, బాబుమియ, రాజు, కిష్టాన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా సిద్ది వినాయక ఆలయం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- రూ.1.50 కోట్ల సొంత నిధులతో మూడు రాజ గోపురాల నిర్మాణం

నవతెలంగాణ-పటాన్‌చెరు

రుద్రారం శ్రీ సిద్ది గణపతి దేవాలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని దేవాలయ అభివృద్ధిలో భాగం గా ఒక కోటి 50 లక్షల సొంత నిధులతో మూడు రాజగోపురాల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం మహిపాల్ రెడ్డి దంపతులు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో ప్రాచుర్యం పొందిన సిద్ధి గణపతి దేవాలయాన్ని అంచెలంచలుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఇప్పటికే 50 లక్షల రూపాయల సొంత నిధులను అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి భక్తుల కోసం ధ్యాన మందిర నిర్మాణ పనులకు కేటాయించామన్నారు. రోజురోజుకీ ఆలయాన్ని దర్శించే వారి భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఇందుకు అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేయడంతో పాటు, నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ జడ్పీటీసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాణిక్ రెడ్డి, రాజు, పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో పటాన్‌చెరు పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర భక్త బృందంతో ప్రముఖ వ్యాపారవేత్త పిట్ల సిసాల రాజు ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను సిసాల రాజు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొంటే, మనసు ప్రశాంతత ఉంటుందన్నారు. ప్రజలందరూ దైవచింతనను అలవర్చుకోవాలని సూచించారు. శ్రీనివాస కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించిన పిట్ల సిసాల రాజును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, పట్టణ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





టీఎస్ఎఫ్ కార్యక్రమాలు భేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం తెలంగాణ సోషల్ ఫోరం (టీఎస్ఎఫ్)-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విద్య, వైద్యంపై టీఎస్ఎఫ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను జెడ్పీ చైరపర్సన్ అభినందించారు. తదనంతరం టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎల్. వేణుగోపాల్ మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా సామాజిక సేవ కార్యక్రమంలో సంఘం ముందుకు వెళ్తున్నదన్నారు. కరోనా సమయంలో అన్నదానం, రక్తదాన, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు నేటికీ చేస్తూనే ఉన్నదన్నారు. క్యాలెండర్ ఆవి ష్కరణలో ఇన్సఫ్ నాయకులు సయ్యద్, అబ్దుల్ సమద్, రమేష్, నర్సయ్య, యూసుఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అర్జీల వెల్లువ



నవతెలంగాణ-సంగారెడ్డి

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి అర్జీలు వెల్లువెత్తాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు 87 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రాజర్షి, వీరారెడ్డికు అందజేశారు. కాగా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న ఆర్జీలను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా శాఖల అధికారులు అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించ గలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానట్లయితే అందుకు కారణం సంబంధిత ఆర్జీదారుకు స్పష్టంగా వివరించాలని అధికారులకు సూచించారు. మొత్తం దరఖాస్తులలో 28 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, మిగిలిన దరఖాస్తులలో ఎక్కువగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ కోసం, ఆసరా పింఛన్లు, స్వయం ఉపాధి కల్ప, తదితర అంశాలపై అర్జీలను అందజేశారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ,తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ చేతుల మీదుగా టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర-2023 క్యాలెండర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ చాలా నీట్‌గా.. ఇట్టే కనపడే విధంగా పెద్ద పెద్ద అంకెలతో ఉన్నదన్నారు. విద్యార్థులకు క్యాలెండర్ ఎలా ఉపయో గించాలో కూడా నేర్పించాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు ,రాష్ట్ర కమిటీ సభ్యులు వై.జ్ఞానమంజరి, జిల్లా కార్యదర్శి అనురాధ, చందర్ రాథోడ్ నాయకులు విజయానంద్, సింహాచలం, జగన్మోహన్, జ్యోతి పాల్గొన్నారు.



రామాలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని రామాలయంలో ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఎమ్మెల్యే దంపతులను మలమంచిలి మోహన్ జీషి ఆశీర్వదించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో వారి ప్రయాణం, అక్కడి వసతులపై చర్చించారు. మున్సిపల్ కౌన్సిలర్ మహేంద్రకర్ వివేకానంద, నాయకులు సత్యం సేట్, సుదర్శన్ పాత్రికేయులు జీవన్ పాటిల్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వెలికితీతలో నవతెలంగాణ దిట్ట

- ప్రజలకు, ప్రభుత్వానికి వారధులే పత్రికలు
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-జహీరాబాద్

సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెం డర్ 2023ను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్క రించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నేడు పత్రికలు మీడియా సంస్థలు తమ వైఖరిని మాత్రమే తెలుపుతున్నాయని.. అలాకాకుండా ప్రజల సమస్యలను వెలికి తీసేందుకు కృషి చేస్తే నిరుపేద ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాల అన్ని వర్గాల సంక్షేమానికి శాయశక్తుల కృషి చేస్తున్న దన్నారు. అయినప్పటికీ అక్కడక్కడ కొన్ని సమస్యలు తమ దృష్టికి రాకుండా ఉంటాయని.. అలాంటి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తావ న్నారు. ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మధ్య రాంరెడ్డి, నవతెలం గాణ డెస్క్ ఇంచార్జ్ జంగయ్య, స్టాఫ్ రిపోర్టర్ మేకల కృష్ణ, జహీరాబాద్ మాజీ ఏడీవీటీ ఇంచార్జ్ శ్రీనివాస్, నవతెల ంగాణ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ అలీ, వివిధ మండ లాల విలేకరులు శంకర్, చిరంజీవి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-అమీన్‌పూర్

మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మండల పరిధిలోని జానకంపేట గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులకు, కిష్టారెడ్డిపేట గ్రామంలోని వెంకటరమణ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీలలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.70 లక్షల అంచనా వ్యయంతో తలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి మంచినీరు అందిస్తున్నా మన్నారు. నూతన కాలనీలకు సైతం ప్రణాళి కబద్ధంగా మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, సర్పంచులు కృష్ణ, పాండు యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీరారెడ్డి ఛాంబర్‌కు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు పూలబొకే, శాలమాలలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు

- ముందస్తు అరెస్టులు సరికాదు..
- కాంగ్రెస్ పార్టీ నాయకులు













నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం ఆరోపించారు. గ్రామాలకు ఇచ్చే నిధులను ఇవ్వకుండా.. కేంద్రం నుంచి వచ్చే నిధులను సైతం లాక్కొని సర్పంచ్‌లను అనగదొక్కుతూ వస్తున్నదన్నారు. గ్రామ పంచాయతీల్లో చేసిన పనులకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఈ పద్ధతిని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిరసనకు పిలుపునిస్తే పార్టీ నాయకులను ఎక్కడి వారిని అక్కడే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. రేవంత్ రెడ్డిని కూడా గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరుంకుశత్వానికి నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యం.మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, ఎంపీటీసీ సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, యూసుఫ్, పీఏసీఎస్ డైరెక్టర్ జేట్టప్ప, బి.మోహన్‌రెడ్డి, నబీ పటేల్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, రవీందర్ చౌహాన్,తదితరులు ఉన్నారు


హత్నూర : కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మహాధర్నాకు వెళ్లకుండా నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం దారుణ మని టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీ మ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాలతో తెలంగాణ తెచ్చుకునది నిధులు, నీళ్లు, నియా మకాలు అనుకుంటే తెలంగాణ రాష్ట్రంలో సర్పం చుల బతుకు అగమ్యగోచరంగా తయారైందన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక ఎంతో మంది సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకున్నా.. కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీ యమన్నారు. సర్పంచులు పడుతున్న బాధలను ప్రభు త్వానికి తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమం తలపెడితే ఎక్కడి వారిని అక్కడే అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచ్‌లకు నిధులు మంజూరయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వరిగుంతం కృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జ్ మల్లేశం, యూత్ కాంగ్రెస్ సోయాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

ఐడిఏబొల్లారం : సర్పంచుల నిధుల విడుదల, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం పై టీపీసీసీ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు బయదేరిన బొల్లారం కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి బొల్లారం స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు అంతిరెడ్డి బాలసుబ్రహ్మణ్యరెడ్డి మాటాడుతూ.. టీపీసీసీ రేవంత్ రెడ్డితో సహా ముఖ్య నాయ కులందరినీ గృహ నిర్బంధం చేశారని.. అప్రజాస్వామికంగా, నియంతలాగా ప్రభుత్వాల తీరును ఉన్నదని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, కేసులకు భయపడేది లేదని వెంటనే గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించి నిధులను విడుదల చేయాలని లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం కూని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ జిల్లా అధ్యక్షులు కొల్యూరి నర్సింహ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల నిధుల విడుదల, సర్పంచుల నిధుల మళ్లింపులకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధర్నాచౌక్ వద్ద నిరసనకు పిలపుమేరకు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభు త్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. రేవంత్ రెడ్డిని నిరసనకు వెళ్లనీయ కుండా.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేశారని ఆరోపించారు. అరెస్టు చేసిన పీసీసీ అధ్య క్షులు రేవంత్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు భుజంగం రెడ్డి, గోపాల్, బాను ప్రకాష్, ఉమ్మర్, అర్జున్, రామ్ కరణ్ సింగ్, రాజు, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

జోగిపేట : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని సర్పంచ్లకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు మళ్లింపు చేయడం తగదని అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. సర్పంచుల నిధులు, సమస్యలపై పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాదులో జరిగే ధర్నాకు వెళ్ళకుండా సోమవారం జోగిపేట పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజులో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదని ఆయన అన్నారు. మాజీ ఎంపిటిసి కళాలి రమేష్ గౌడ్, కౌన్సిలర్ హరికృష్ణగౌడ్, నాయకులు రవిశంకర్, అశోక్, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : రాష్ట్ర ప్రభుత్వ పనితీరు విధానాలను వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ధర్నాలో పాల్గొనడానికి హైదరాబాద్ వెళ్తున్న న్యాల్‌కల్ మం డల కాంగ్రెస్ నాయకులు 14 మందిని హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్ ముందస్తు అరెస్ట్ చేశారు. కాగా నిరసనకు వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.



ఎస్సై శేఖర్‌ను సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



హవేలీ ఘనాపూర్ నూతన ఎస్సైగా శేఖర్ బాధ్యతలు స్వీకరించడంతో హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి శాలువాతో సన్మానించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్ఐ శేఖర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నోముల శ్రీకాంత్, చిట్యాల శ్రీనివాస్, ప్రవీణ్, మండల కో ఆప్షన్ సభ్యులు కాలేదు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైదరాబాద్ వెళ్లే మార్గంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత మరకత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లను సోమవారం మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో యాదవ సంఘం సభ్యులు విడుదల చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మొదటిరోజు గణపతి పూజ, దేవత ఆహ్వానం, రుద్ర యాగం, పూర్ణాహుతి, 8వ తేదిన దేవత పూజ, గంగకు వెళ్లడం, 9వ తేదిన దేవుని లగ్నం, అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. 10వ తేదిన దేవత పూజ, నాగవెల్లి, 11వ తేదిన బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవికి అభిషేకం, బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు మల్లేష్ యాదవ్, నరేష్ యాదవ్, కిష్టయ్య యాదవ్, రాములు యాదవ్, శేఖర్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ నర్సాపూర్



ధనుర్మాస పర్వదినాల్లో భాగంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు అంతేగాక రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావాలని అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి మూడవసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకున్నారు ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

ఎమ్మెల్యే వెంట తిరుపతి వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ కౌడిపల్లి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని సోమవారం దర్శించుకున్నారు. వారి వెంట కౌడిపల్లి టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, నవీన్ రావు మెదక్ జిల్లా వైశ్య సంఘం కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, లక్ష్మణ్ యాదవ్ తదితరులున్నారు.

దైవ మార్గమే ముక్తి మార్గం

నవతెలంగాణ-పాపన్నపేట



దైవ చింతనతోనే ముక్తి మార్గం లభిస్తుందని తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి వెల్లడించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలోని రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా స్వామి మాధవానంద భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కుబేరుడు సర్పంచులు బాపురెడ్డి, శ్రీనాథ్ రావు తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండల పరిధిలోని నాగసానిపల్లి, పాపన్నపేట, మల్లంపేట, గ్రామాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్



ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి వెనువెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి 33 ఫిర్యాదులను జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా ధరణి, పోడు భూములకు సంబంధించి 29 దరఖాస్తులు రాగా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరుకై 4 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామ శివారులోని 129, 132 సర్వే నెంబరులో కొంత భూమిని టీఎస్ఐఐసీ వారికి అప్పగించి నష్టపరిహారం ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని, నష్ట పరిహారం ఇప్పించాల్సిందిగా ఆ గ్రామ రైతులు శివ శంకర్, జల్లి లింగం తదితరులు విజ్ఞప్తి చేశారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డి పల్లిలోని 32, 354 సర్వే నెంబరులో భూమిని కోల్పోయిన తనకు నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా రాకేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. నిరుపేదనైన తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని తూప్రాన్ నివాసి నన్నూరి అరుణ విజ్ఞప్తి చేశారు. వెల్దుర్తి మండలం నెల్లూరు శివారులోని 131/అ సర్వే నెంబరులో 0.29 గుంటల భూమి పాత పాస్ పుస్తకంలో ఉన్నా నేడు కొత్త పుస్తకంలో నమోదుకాలేదని సరిచేయాల్సిందిగా నర్సయ్య కోరారు. ప్రజావాణి అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా అదనపు కలెక్టర్ కేక్‌ను కట్ చేస్తూ జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో ముందుంచడంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణ మూర్తి, నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రావు, సీపీఓ మహమ్మద్ కాసీం, మత్స్య శాఖ ఎడి రజిని, పశుసంవర్ధక శాఖాధికారి విజయ శేఖర్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధికారి జెంలా నాయక్, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్ పాల్గొన్నారు.

భూమిని కోల్పోయిన తమకు నష్టపరిహారం ఇవ్వండి

భూములు కోల్పోయిన వారికి ఇంటి ప్లాట్లను కేటాయించాలి
ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



పరిశ్రమల కోసం ప్రభుత్వం వ్యవసాయ భూములను తీసుకుని రెండు సంవత్సరాలు గడుస్తున్నా తమకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెక్కులు ఇవ్వడం లేదని, తమకు నష్ట పరిహారం చెక్కులతో పాటు భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ఇంటి ప్లాటును అందజేయాలని గ్రామ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఐఐసీ ద్వార సర్వే నంబర్లు 129, 132 లలో 200 ఎకరాల భూమిని తీసుకున్నట్టు తెలిపారు. కాగా భూములు తీసుకుని రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదని ఉపసర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గత రెండు సంవత్సరాలుగా స్థానిక తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగినా ఇప్పటి వరకు ఇవ్వలేదని, తీసుకున్న భూముల్లో పరిశ్రమలు నిర్మాణం జరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు రైతులకు మాత్రం నష్ట పరిహారం ఇవ్వలేదని వాపోయారు. రైతులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే వారని, అలాంటి వ్యవసాయ భూమిని టీఎస్ఐఐసీ ద్వారా తీసుకోవడంతో తమకు జీవనోపాదిని కోల్పోవడంతో పాటు నష్ట పరిహారం కూడా రాకపోవడంతో తమ కుటుంబాలు గడవలేని పరిస్థితి నెలకొందన్నారు. అదే పరిశ్రమల వద్ద కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నామని తమకు వెంటనే నష్ట పరిహారం అందించి రైతులను కాపాడాలని కోరారు. అలాగే గతంలో ముప్పిరెడ్డిపల్లి శివారులో పరిశ్రమల కోసం భూములు తీసుకుందని అందులో భూములు కోల్పోయిన ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కాళ్లాకల్, జీడిపల్లి గ్రామల రైతులకు ఇండ్ల ప్లాట్లను కేటాయించారన్నారు. అలాగే తమ కొండాపూర్ గ్రామ భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల ప్లాట్లను కేటాయించి ఆదుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్‌యాదవ్, వార్డు సభ్యుడు చింతల బాబు ముదిరాజ్‌లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెండు పెంకుటిండ్లు పాక్షికంగా దగ్ధం



నవతెలంగాణ-వెల్దుర్తి : షార్ట్ సర్క్యూట్ వలన రెండు పెంకటిండ్లు పాక్షికంగా దగ్ధమైన సంఘటన మండల పరిధిలో దామరంచ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిందని బాధితులు, ప్రత్యక్ష సాక్షులు సోమవారం తెలిపారు దామరంచ గ్రామానికి చెందిన ఓమల భానుశ్రీ, దాలి జగన్నాథంలకు చెందిన రెండు పెంకుటిండ్లు పక్కపక్కనే ఉన్నందున ఒక ఇంట్లో కరెంట్ వైరు కాలిపోయి ఇంటి వాసాలు అంటుకొని పక్కనే ఇంటికి మంటలెగిసిపోవడంతో రెండు ఇండ్లు పాక్షికంగా కాలిపోయాయి. నోముల భాను శ్రీ 50 వేల పట్టు వస్త్రాలు రూ.20 వేల నగదు, ఒక లక్ష 30 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. దాలే జగన్నాథం ఇంట్లో రూ.5000లు, బియ్యం, మొత్తం రూ.45 వేల నష్టం జరిగినట్లు తెలిపారు. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వంకు నివేదికలు అందజేస్తామన్నారు.

ప్రమాదవశాత్తు డంప్‌యార్డులో మంటలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

డంప్ యార్డులో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో పోగు చేసిన వ్యర్థాలకు నిప్పు అంటుకోవడంతో తీవ్ర పొగతో పాటు మంటలు వ్యాపించాయి. ఈ మంటలను ఆర్పించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో సోమవారం తీవ్రంగా మంటలు వ్యాపించాయి. పట్టణంలో నివాసాల నుంచి సేకరించిన చెత్తలో ప్లాస్టిక్, తడి, పొడి చెత్తను వేరు చేయకుండా పారిశుద్ధ్య సిబ్బంది ఇష్టానుసారంగా డంపు యార్డులో కుప్పలు కుప్పలుగా పోస్తున్నారు. ఈ క్రమంలో ఆ కుప్పలకు నిప్పు అంటుకోవడంతో ఆ చెత్తలో ఉన్న ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థాలు అంటుకొని భారీ స్థాయిలో పొగ రావడంతో చుట్టు పక్కల వ్యవసాయ పొలాలతో పాటు పట్టణ ప్రాంతానికి వ్యాపించాయి. పలు రకాల వ్యర్థాల కారణంగా వెలువడిన పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇంత భారీ పొగలు వ్యాపించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై శానిటరీ అధికారి మహేష్‌ను వివరణ కోరగా గత రెండు రోజుల క్రితం డంపు యార్డు పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో అవి వ్యాపించి డంపు యార్డులోని చెత్తకు అంటుకున్నాయన్నారు. గత రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బందితో నీటి ట్యాంకర్లు, అగ్ని మాపక వాహనాల సహాయంతో ఆర్పివేయడంతో పాటు జేసీబీతో ఇతర కుప్పలకు అంటుకోకుండా వేరు చేశామని తెలిపారు. కానీ పూర్తి స్థాయిలో నిప్పు ఆరిపోకపోవడంతో ఆదివారం రాత్రి వేళలో వీచిన గాలులకు మరలా అంటుకొని భారీ పొగలు వెలువడ్డాయని తెలిపారు. అగ్నిమాపక సిబ్బందిని సహాయం చేయమని కోరగా వారు స్పందించడం లేదని తెలిపారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికులతో నీటి ట్యాంకర్ల సహాయంతో నిప్పులను ఆర్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

మంటలను ఆర్పి వేయడంలో విఫలమైన మున్సిపల్ శాఖ

మంటలను ఆర్పించాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మెదక్ పట్టణంలోని డంప్ యార్డ్‌లో గత వారం రోజుల క్రితం చిన్నగా మొదలైన మంటలను ఆర్పి వేయడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని టీపీసీసీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. దాదాపుగా మూడు ఎకరాల్లో కొనసాగుతున్న భారీ మంటల మూలంగా మెదక్ పట్టణంలో భారీగా కలుషితమైన పొగ వ్యాపించడం వల్ల వృద్ధులకు, పిల్లలకు శ్వాస తీసుకోవడమే కష్టంగా మారిందన్నారు. ట్యాంకర్ల ద్వారా చల్లార్చిన చల్లారకపోవడం ఎమర్జెన్సీ కోసం ఉన్న ఫైర్ స్టేషన్‌లో డీజిల్ లేదని ఫైర్ ఇంజన్ పంపించకపోవడం విచారకరమన్నారు. ఫైర్ ఇంజన్‌లో డీజిల్ లేకుండా ఉండడం అనేది ఎమర్జెన్సీ ఏ విధంగా కొనసాగుతుందో ఈ ప్రభుత్వ విధానాలకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తక్షణమే డంప్‌యార్డును చల్లార్చకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కొనసాగిస్తామని తెలిపారు. మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ రాజలింగం, నాయకులు ఎండి సోఫీ హుస్సేన్, మిరాజ్ హైమద్, కొండ సంజు, గడ్డం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండల స్థాయి సమావేశానికి అధికారుల గైర్హాజర్

- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం
- సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-హవెలిఘనపూర్

గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వహణతో గ్రామాల్లో నిరంతరం గొడవలు జరుగుతున్నాయని, ఆయా శాఖల అధికారులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని సర్పంచులు మండిపడ్డారు. హవేలీ ఘనపూర్ మండల స్థాయి సర్వసభ్య సమావేశానికి మండల శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో మండల సర్పంచ్‌లు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కిందిస్థాయి వారు రావడంతో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హవేలీ ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినా పెండింగ్ బిల్లులు రావడం లేదనే మనస్థాపంతో ఉన్నారని, వారికి ఉన్న ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌లకు తెలియజేయాలన్నారు. నిలుపుదలలో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని మండల సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదింప చేశారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏవో నాగమాధురి మాట్లాడుతూ యాసంగి సరిపడా ఎరువులు నిలువలు ఉన్నాయన్నారు. సర్దన సర్పంచ్ సుభాష్ పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సంబంధించిన అధికారులు సమాధానం తెలిపారు. పీఆర్ ఏఈ సల్మాన్‌ను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రభుత్వ నిధులతో పనులు చేస్తే జీఎస్టీ పేరుట 12 శాతం తీసి రికార్డు చేస్తున్నారని, జీఎస్టీ శాతాన్ని తగ్గించి నిధులను పనులు చేసిన కాంట్రాక్టర్‌కు అప్పగించాలని పలువురు కోరారు. శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా గ్రామాల్లో దృష్టి పెట్టాలని, అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధితో సమన్వయం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుజాత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీరామ్, తహసీల్దార్ నవీన్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజా గౌడ్, నాగపూర్ సొసైటీ చైర్మన్ శ్రీహరి, ఎంపీటీసీలు చిట్యాల అర్చన శ్రీనివాస్, రాజయ్య, మంగ నాయక్, కృష్ణవేణి, జ్యోతి ప్రవీణ్, హవేలీ ఘనాపూర్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, సర్పంచులు మంద శ్రీహరి, యామిరెడ్డి, లక్ష్మీనారాయణ, సుభాష్, సవిత శ్రీకాంత్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కిటకిటలాడిన వైష్ణవాలయాలు

- ముక్కోటి ఏకాదశి వైభోగం
- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు
- స్వామి వార్లను దర్శించున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి











నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని కాళ్ళాకల్, తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఉత్తర ద్వార శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని యావాపూర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచ్ శేరి నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాళ్ళాకల్‌లో బంగారమ్మ దేవాలయంలోని జడల వెంకటేశ్వర స్వామి ఆలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి కావడంతో దేవాలయాలకు అధిక సంఖ్యలో పోటెత్తారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా మెదక్ పట్టణంలో ఆలయాలు దేదీప్యమానంగా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. పవిత్ర పర్వదినం కావడంతో ఆలయాల దర్శనం కోసం భక్తులు వేకువ ఝాము నుంచే ఆలయాల వద్ద క్యూ కట్టారు. ఉత్తర ద్వారా దర్శనం కోసం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయాల ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. ఆలయ ప్రాంగణాలు భక్తి పారవశ్యమయ్యాయి. గోవింద నామస్మరణతో మార్మోగాయి. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి.

స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని సీతారామచంద్రస్వామి, వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందన్నారు. స్వామి వారి అనుగ్రహంతో మెదక్ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని.. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని దేవుడిని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి


ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం, శ్రీ వెంకటేశ్వరాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించింది. భక్తజన ఆలపించిన గేయాలు, భక్తిగీతాలకు ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఏడాదికి ఒకసారి తెరిచే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు .ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కమిషనర్ జానకిరామ్ సాగర్, కౌన్సిలర్లు జయశ్రీ దుర్గా ప్రసాద్, ఆర్కే శ్రీను, నిర్మల, ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు నందిని శ్రీను, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, బద్రినాథ్, నగరం మల్లేశం, దేవేందర్ రెడ్డి, రాందేవ్, అర్చకులు శుక్లా, రంగాచార్యులు, వైద్య శ్రీనివాస్ శర్మ, శేషాచారి, ప్రభాకర్ శర్మ భాను శర్మ ప్రసాదశర్మ, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో ఆలయాల్లో సోమవారం అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాసాయిపేట మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో, హస్తాల్పూర్ శివారులో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో, బస్వాపూర్ పరిసరాల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయంలో, ఉప్పు లింగాపూర్ సీతారామాంజనేయ ఆలయంలో, వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం వైపు ద్వారాన్ని ఏర్పాటు చేసి దేవుళ్లను ఎదురుకోలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని పూజారులు తెలిపారు. దళితులను నెల్లూరు పోచమ్మ వద్ద ఆలయం పైకి ఎక్కకుండా అడ్డుకోవడం జరిగిందని ఆ వర్గానికి చెందిన వారు ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆర్ఐ ఇరు వర్గాలకు నచ్చజెప్పి గుడిపైకి ఎక్కి కొబ్బరికాయలు కొట్టించడంతో గొడవ సద్దుమణిగిందన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 5 గంటల నుంచి వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ముక్కోటి ఏకాదశి నాడు వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుంటే సకల పాపాలు పోయి పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో కల్వకుంట గ్రామ సర్పంచి తమన్నగారి కృష్ణవేణి, కల్వకుంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, దొడ్డ రాజు, సంగారెడ్డి, రెడ్డి శెట్టి రవీందర్, బాపురెడ్డి, వై.వెంకటేశం, నాయిని వెంకటేశం ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు





నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామపంచాయతీల నిధుల విడుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోమవారం తలపెట్టిన చలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎస్సై గంగరాజు ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు అనంతరం కాంగ్రెస్ నాయకులను విడుదల చేశారు అరెస్ట్ అయిన వారిలో మండల కాంగెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్, సురేష్ నాయక్, అశోక్, ఉదయ్, రషీద్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గ్రామ పంచాయితీల నిధులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (టీపీసిసి) రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు, దాంతో ధర్నాకు నాయకులు తరలివెళ్లకుండా ఉండేందుకు పోలీసులు ముదస్తు అరెస్టులను చేపట్టారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షులు యేశం నాగరాజు, సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఒక వైపు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు నిధులను విడుదల చేసినట్టు ప్రకటించిందన్నారు. ఆ నిధులను గ్రామపంచాయితీల ఖాతాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. గ్రామపంచాయితీలలో ఇప్పటికే సర్పంచ్‌లు అప్పులు చేసి అభివృద్ధి పనులను చేపడుతున్నారని, అలాంటి సర్పంచ్‌ల నిధులను గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంతో సర్పంచ్‌లకు దిక్కుతోచని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామపంచాయితీల ఖాతాల నుంచి అక్రమంగా నిధులను తీసుకోవడంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, రాష్ట్ర ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనమన్నారు. అరెస్టు అయిన వారిలో కాళ్ళాకల్‌కు చెందిన నాయకులు, గ్రామ యువత అధ్యక్షులు యేశం మల్లేష్‌యాదవ్, ఉపాధ్యక్షులు గానుగు లక్ష్మన్, పార్టీ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కాంగ్రెస్ నాయకులను నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పంజా మహేందర్ మాట్లాడుతూ సోమవారం ఇందిరాపార్కు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉన్నందున నిజాంపేట మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా కార్యక్రమానికి బయలుదేరుతున్న సందర్భంగా ముందస్తుగా అరెస్టు చేశారన్నారు. ఇలా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. సర్పంచ్‌ల ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అరెస్టులు చేయించడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు దాత్రిక మారుతి, కల్వకుంట మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, పెద్ద పైడి దత్తారెడ్డి, దండు నరసింహులు, విభూది కాశీరాం, కుమార్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి : మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా వెల్దుర్తి మండల సేవాదళ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్‌లు మాట్లాడారు కొన్ని గ్రామాల్లో సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టినా, నిధులు రాక బాధలు భరించలేక ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, దుర్గ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







మంత్రి హరీశ్‌రావుకు శభాకాంక్షలు



నవతెలంగాణ-గజ్వేల్

సోమవారం గజ్వేల్ పట్టణ పర్యటనకు వచ్చిన మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పోటీపడ్డారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పీటీసీ మల్లేశం, గజ్వేల్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు వ్యాపార సంస్థ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ 2023లో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి అందరూ తోడ్పడి ముందుండాలని సూచించారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాలను యువతీ యువకులు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలలో సాంస్కృతిక పోటీలను యువతీ యువకులు వినియోగించుకోవాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట లోని విపంచి కళా మండపంలో ఈ నెల 4వ తేదిన జానపద నృత్యము (బృందం) జానపద గేయాలు (బృందం) ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనే యువతీ యువకులు జిల్లావాసులై ఉండి 29 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలనుయువజన సర్వీసుల కార్యాలయములో ఈ నెల 3వ తేది సాయంత్రంలోగా అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు 7780577861, 9014580816 లలో సంప్రదించాలన్నారు.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట

నూతన సంవత్సర సందర్భంగా మంత్రి హరీశ్ రావును జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-కొండపాక

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై జిల్లా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. ప్రతి అర్జిని క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశిస్తూ ఆయా శాఖల అధికారులు ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారంపై దృష్టి సారించి అర్జీదారులకు న్యాయం చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలకు సంబంధించి (63) అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతతో చేపట్టాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నామని సర్పంచ్ నాగభూషణం పేర్కొన్నారు. మండలంలోని రంగాయిపల్లి గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ నాగభూషణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పూర్తి పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. అందుకు గ్రామ ప్రజల సహకారం చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలోని వీధులలో చెత్తను వేయకుండా పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి పుట్టిన రోజు వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మనోచేతన వికలాంగుల పాఠశాలలో పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, ఒగ్గు మల్లేశం, ఎండీ. ఖాజా, బుట్టి యాదగిరి, మెరుగు ఆదినారాయణ గౌడ్, కాశెట్టి ఉపేందర్, బిరుకురి శ్రీనివాస్, ఎలుగల దుర్గయ్య తుప్పటి రమేష్, ఎండీ.నవాజ్, ఎండీ. సలీమ్, కొడకండ్ల యాదగిరి, కమలాపురం కిష్టయ్య, కోరె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పాడే మోసిన ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ మండల పీఏసీఎస్ చైర్మన్ జేజల వెంకటేష్ గౌడ్ తండ్రి జెజాల పెంటా గౌడ్ చనిపోవడంతో సోమవారం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియలో ప్రతాప్‌రెడ్డి పాల్గొని పాడే మోసి ముందుకు వెళ్లారు. సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్ గౌడ్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యం కల్పించారు. జేజాల పెంట గౌడ్ అంత్యక్రియలో గజ్వేల్ ఎంపీపీ అమరావతి, వర్గల్ మండలం పి ఎస్ ఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణా రెడ్డి, గజ్వేల్ వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఖాజా విరసత్ అలి, తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ అత్యచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వినతి



నవ తెలంగాణ- గజ్వేల్

ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలుచేసి బాధితులకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రివెన్స్‌లో సోమవారం సిద్దిపేట్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణులు వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ లు పోలీస్ స్టేషనకు వెళ్లి పిర్యాదు చేయగానే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని, దేశ వ్యాప్తంగా నేషనల్ హెల్ప్ లైన్ ఫర్ అట్రాసిటి అగెనెస్ట్ ఎస్సీ, ఎస్టీ టోల్ ఫ్రీ నెం 14566 ప్రారంబమై సంవత్సరం గడుస్తున్నా నెంబర్ మనుగడలలో లేదన్నారు. ప్రతి నెల చివరి రోజున పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలలంగాణ-మర్కుక్

మండలని పాతూరు గ్రామానికి చెందిన ఆరెపల్లి సాయిలు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి సోమవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ నర్సింలు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, భాస్కర్, కృష్ణ, చిన్నబాల భాస్కర్, పిట్ల రమేష్ బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు కుమార్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం













నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టమైన కనకచంద్రం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామపంచాయతీలకు నిధులు రాక సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందనే సంగతి సీఎం కేసీఆర్‌కు తెలుసునని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పుల్లురి రాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బియ్య రమేష్, నీరటి కిషోర్ లు ఉన్నారు

నవతెలంగాణ-చేర్యాల : గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి, సర్పంచ్‌ల హక్కుల సాధన కోసం టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద సోమవారం చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, ఎండి. అతార్, చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్,నాయకులు ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు, ఎండి.ఖాజా, కాటం మల్లేశం, కాటం శ్రీనివాస్, వెలుగల నాగరాజు, వెలు గల దుర్గయ్య ఉన్నారు.

నవతెలంగాణ-వర్గల్ : సర్పంచులు మద్దతుగా ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్తున్న వర్గల్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ. అక్రమంగా సర్పచుల నిధులను బీఆర్‌ఎస్ తప్పుతోవ పట్టిస్తున్నారని, అక్రమ అరెస్టులతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. త్వరలోనే బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెబుతామన్నారు. అరెస్ట్ అయిన నాయకులలో వర్గల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, వర్గల్ ఉపసర్పంచ్ రమేష్ , కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, సల్మాన్, రవి, బాలకృష్ణ రెడ్డి, గణేష్, కనకయ్య, బిక్షపతి, మహేష్, తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-జగదేవపూర్ : హైదరాబాద్‌లో జరుగుతున్న ధర్నాకు తరలివెళ్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. ఈ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు దయనీయ పరిస్థితులకు చేరుకున్నాయని, సర్పంచుల సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. వారి సమస్యల పరిష్కరం కోసం ఆందోళన తెలియజేయడానికి కూడా ప్రతిపక్ష పార్టీలకు స్వాతంత్ర్యం లేని పరిస్థితి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో తీగుల్ సర్పంచ్ కప్పర భానుప్రకాశ్ రావు, జగదేవపూర్ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, వట్టిపల్లి సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ఎంపిటిసిలు మంజుల మహేందర్ రెడ్డి, మహేష్‌లు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, వట్టిపల్లి ఉపసర్పంచ్ మునిర్, తిరుపతి రెడ్డి, గ్యారా రతన్‌లు ఉన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : ప్రభుత్వ అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. సోమవారం రాజగోపాల్ పేట పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వచ్చిన నిధులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా ఇతర పథకానికి మళ్లించిన దొంగ ప్రభుత్వమని విమర్శించారు. సర్పంచులకు మద్దతుగా ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాకు వెళ్తున్న తమను అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుమాలిన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వం కలిసి కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలిండాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బీఆర్‌ఎస్ పార్టీ తప్పిదాలను ఎక్కడ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తోందన్న భయంతోనే పోలీసుల ద్వారా అక్రమ అరెస్టుల చేయించి ధర్నా కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించకుండా వారి నిధులను స్వాహా చేయడమే కాకుండా, వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వల్ల ఈ మధ్యకాలంలో పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. వారి ఆత్మహత్యలు చూసి చలించకుండా, వారిని పట్టించుకోకుండా గ్రామపంచాయతీ వ్యవస్థను పూర్తిగా బీఆర్‌ఎస్ పార్టీ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గ్రామపంచాయతీ నిధులు తిరిగి వారికి చెల్లించకుంటే సర్పంచ్‌లందరు ఏకమై స్థానిక ఏమ్మెల్యేలను ఎక్కడికక్కడనే చుట్టూముట్టి అడ్డుకుంటామమన్నారు. సర్పంచులు ఎవరు అధైర్య పడవద్దని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తప్పెట శంకర్, మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చెలికాని యాదగిరి, యస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు టౌన్ ప్రెసిడెంట్ అనరాజు నాగరాజు ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సాదుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మండలానికి చెందిన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో టౌన్ ప్రెసిడెంట్ మొలగారి రాజు గజ్వేల్ మండలం నాయకులు శివారెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ ఉపాధ్యక్షుడు క్యాసారం బాబా , చిన్నారే పల్లి గ్రామ అధ్యక్షులు సాజిత్ రాగట్లపల్లి నాయకులు మంతూరి రమేష్, ధార స్వామిలు ఉన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం

















నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి సోమవారం తెల్లవారుజామున ఉత్సవానికి అంకురార్పణ చేయగా, వేద పండితుల మంత్రోచ్ఛరణలు , భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి విశేషాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే స్వామివారికి లక్ష తులసి అర్చన, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరగగా, శ్రీ విద్యాధరి క్షేత్ర సముదాయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శ్రీ మర్పడగ సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ హరినాథ శర్మ భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారితో పాటు శ్రీ విద్యా సరస్వతి, శ్రీశనైశ్చర, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర క్షేత్రాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కోటి ఏకాదశి మహోత్సవం పురస్కరించుకొని శంభూగిరి కొండలపై ఆధ్యాత్మిక సంబురం నెలకొనగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి పండుగను ప్రజాప్రతినిధులు, భక్తులు కన్నుల పండువగా నిర్వహించుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి, దాచారంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాల్లో వేకువజామున ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ కనగండ్ల కవిత దంపతులు, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు, భక్తులు ఉత్తర ద్వార ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. పంచాయతీ పాలకవర్గం సభ్యులు పూజలు చేశారు.

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్: మండల పరిధిలోని పుల్లూరు బండ స్వయం భూలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో సోమవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నాలుగు గంటల నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. దేవాలయ వైదిక నిర్వాహకులు కల్వకుంట్ల కృష్ణమాచారి, వీణా చారి, వేణుగోపాలాచారి, నారాయణాచార్యులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను శావపై దేవాలయం నుంచి బయటకు తీసుకువచ్చి ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున వచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా లోపలికి వెళ్లి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామిని దర్శనం చేసుకుంటే సకల సౌభాగ్యాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. గ్రామ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, కోడూరి శ్రీనివాస్, సుధాకర్, దశరథం,ఎల్లం పాల్గొన్నారు..

5**నవతెలంగాణ-నంగునూరు:** నంగునూరు మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు మంగు వారి ధార్మిక సంస్థ చైర్మన్ మంగు రాధకిషన్ రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇక వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్: వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం గుండా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు ప్రతాప్ రెడ్డిని అర్చకులు శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ బుక్క రమేష్ గుప్తా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నామని సీఎం కేసీఆర్‌కు వెంకటేశ్వర స్వామి దీవెనలు నిండుగా ఉండాలని కొరుకున్నామని రాబోయే కాలంలో బీఆర్‌ఎస్ పార్టీ దేశంలో విజయ దుందుభి మోగిస్తోందని ఆశాభావం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాస చారి, బుక్క రమేష్, బిఆర్‌ఎస్ నేతలు కిషన్ రెడ్డి, గుంటుకు రాజు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యూత్ అధ్యక్షులు గడియారం స్వామి చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-చేర్యాల : ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ స్థానాచార్యులు చక్రవర్తుల జగన్ నివాచార్యులు సాగరాచార్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం నుంచి చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోషి-కర్ణాకర్, ఉపసర్పంచ్ ఎల్లేశం, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా దౌల్తాబాద్ పట్టణంలో సోమవారం శ్రీవెంకటేశ్వర దేవాలయం నుంచి మొదలుకొని శివాజీ చౌరస్తా, లాల్ బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, దుర్గామాత దేవాలయం నుంచి ప్రధాన వీధుల్లో స్వామివారి విగ్రహాలను ఘనంగా శోభయాత్రను నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలతో ఉత్తర ద్వారం గుండా దేవాలయం ప్రవేశించి స్వామివారికి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆది శివ రాములు, సముద్రాల శ్రీశైలం, అయిత వీరేశం, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు గంప రవి, జిల్లా అంజయ్య , జిల్లా రాములు దంతుల కృష్ణ , నాయిని రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు వైష్ణవ దేవాలయాలు భక్తులతో సోమవారం కిటకిటలాడాయి. మండలంలోని ఆనంద నిలయం కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 6.30 గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం మొదలైంది. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి దేవాలయానికి చేరు కున్న భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని దేవాలయంలో పూజలు చేశారు. సత్యసాయి కళాశాల విద్యార్థినిలు స్వామివారిని దర్శించుకుని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. గట్టు రవీందర్, పెద్ది వైకుంఠం, బెజగామ వెంకటేశం, వెనిశెట్టి రాజమౌళి తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి గోవర్ధన మాధవాచార్యులు పూజలు చేశారు. కుకునూరు పల్లి రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం మహిళలు బారులు తీరారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సిరిసినగండ్ల వేణుగోపాలస్వామి, దుద్దెడ వెంకటేశ్వర స్వామి దేవాలయాలు ఉత్తర ధార దర్శనాలు నిర్వహించారు.

....

మద్దూర్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమణారెడ్డిని సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-కొండపాక

మద్దూరు మండల కేంద్రంలోని ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్ వార్డెన్ రమణారెడిని సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం రోజున కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిద్దిపేట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ మద్దూర్ ఎస్సీ వార్డెన్ రమణారెడ్డి గతంలో దుద్దెడలో ఉన్నప్పుడు విద్యార్థులను కొట్టి మీకు ఎందుకురా హాస్టల్ అవసరమని ఎస్సీ హాస్టల్ క్లోజ్ చేశారన్నారు. అలాగే మద్దూరు వచ్చి 30 మంది విద్యార్థులు ఉంటే 80 మంది విద్యార్థులు ఉన్నారని బిల్ చేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం కాకుండా నీళ్ల చారు, పురుగుల అన్నం విద్యార్థులకు పెట్టి దొంగ బిల్లులు పెట్టుకోవడం జరుగుతుందన్నారు. అలాగే శనివారం సాయంత్రం విద్యార్థులను ఇంటికి పంపించి, ఆదివారం రోజున చికెన్ ఉన్న రోజు 80 మంది ఉన్నారని నకిలీ రిజిస్టర్‌ను పెట్టి బిల్లులు తీసుకుంటున్నారన్నారు. రమణారెడ్డిపైన విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని, అలాగే ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండరన్నారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు వస్తే వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ల సమస్యలు తీర్చుకుంటున్నారన్నారు. వార్డెన్ మాత్రం అందుబాటులో ఉండడం లేదన్నారు. అలాగే మద్దూరు హాస్టల్‌ను కూడా మూసివేయాలని ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. కావున వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కర్రలు నవీన్, కమిటీ సభ్యుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

5



సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

మంగళవారం 23 జనవరి 2023

ఝాన్సీ లింగాపూర్‌లో జై భీమ్ సంఘం నాయకుల సర్వే



నవ తెలంగాణ-రామాయంపేట + దళిత కుటుంబాల స్థితిగతులపై జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్, తొనిగండ్ల గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా దళిత కుటుంబాల స్థితిగతులు, వారికి కావలసిన సౌకర్యాలు తెలుసుకోవడం జరిగిందని జై భీమ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పాతూరి రాజు అన్నారు. ఎస్సీ యువత దురు అలవాట్లకు బానిస కాకుండా, విద్యను ఎంచుకొని ఉపాధి అవకాశాల పై ఆసక్తి చూపాలని ఆయన తెలిపారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం, టీచర్ల కొరత, పిల్లల చదువు పరిస్థితిని తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. ఆరు సంవత్సరాల పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు మెనూ ప్రకారం పౌష్టికారం అందిస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. సర్వేలోని వివరాల నివేదికను ఆయా ప్రభుత్వ అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పంబల్ల జ్యోతి శ్రీనివాస్, జై భీమ్ సంఘం కోశాధికారి లద్ద నర్సింలు, జై భీమ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం పెంటయ్య, సహాయ కార్యదర్శిగార్దాల జాన్, సంఘం సభ్యులు ఎర్ర దుర్గయ్య, గడ్డం ప్రేమ్ సాగర్, తుడుం సిద్ధరాములు, బండమీది రాజు, గుండ రాములు, మేతరి కుమార్,పల్లె లింగం, తుడుం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు న్యాయ వ్యవస్థ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్



నవ తెలంగాణ-సిద్దిపేట : ప్రజలకు సత్వర న్యాయం చేరేందుకు న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి టి. రఘురామ్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఉజ్జల్ భూయన్ హైకోర్టు నుంచి వర్చువల్ ద్వారా వివిధ జిల్లాల్లో జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ప్రారభించిన జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయాన్ని జిల్లా అదనపు న్యాయ మూర్తి భవాని, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సల్మా ఫాతిమా, మొదటి తరగతి మేజి స్ట్రేట్ శ్రావణి యాదవ్‌తో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యాలయం పేదలకు, అట్టడుగు వర్గాలకు సముచిత న్యాయం అందించడానికి ఉపయోగపడుతుందన్నారు. పేదలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి ముందు సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ జనార్ధన్ రెడ్డి, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాసాల వెంకట లింగం, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-అమీన్‌పూర్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి మరి నిధులు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, చంద్రకళ గోపాల్, యాదగిరి తదితరులు ఉన్నారు.



6న స్కీం వర్కర్ల దేశవ్యాప్త నిరసన

నవతెలంగాణ-కొండాపూర్

ఈనెల 6న దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు నిరసన చేపట్టనున్న నేపథ్యంలో.. సోమవారం కొండాపూర్ మండల సీఐటీయూ కార్యాలయం అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ ఎస్.బాబురావు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు గడుస్తున్నా.. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పేదలకు అందించడంలో స్కీం వర్కర్లదే ప్రముఖ పాత్ర అని అలాంటి వారిపై నిర్లక్ష్యం సరికాదన్నారు. స్కీంల ప్రైవేటీకరణను, స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. దేశవ్యాప్త నిరసనలో కొండాపూర్ మండల పరిధిలోని స్కీమ్ వర్కర్లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శ్రేణులు విజయ్, ప్రమోద్, అర్జున్, అనిల్, ప్రవీణ్, తదితరులున్నారు.



వైకుంఠ ఏకాదశి పూజలో కౌన్సిలర్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్‌లో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్నట్లు ఈ సందర్భంగా చంద్రారెడ్డి తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, ప్రత్యూష, స్థానిక నాయకులు పెంటరెడ్డి, వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కన్సాన్‌పల్లిరెడ్డి సంఘం అధ్యక్షులుగా గజేంద్రరెడ్డి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన అధ్యక్షులుగా బగిలి గజెంద్రరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం గ్రామంలో రెడ్డి సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాదక్షుడుగా ఆశిరెడ్డి గారి రుక్మారెడ్డి, కోశాధికారిగా నోమన్నగారి చిన్న వెంకట్ రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రెడ్డిల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అధ్యక్షులు గజేంద్ర రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పు





నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, ఆధునాతన శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో నేడు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో రూ.1.56 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాకో వైద్య కళాశాలను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంతో పాటు రియాల్టీ రంగంలో దూసుకెళ్తున్న పటాన్చెరులో నిరుపేద ప్రజల కోసం రూ.300 కోట్లతో సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్టు ఆయన చెప్పారు. దీంతో పాటు బస్తీ దవాఖానాలు సైతం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలు చికిత్సల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించ వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాల ద్వారా నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల రేటు 90 శాతం పెరిగిందని తెలిపారు. త్వరితగతిన నూతన ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దర్గా కాలనీలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌కు, సోలక్‌పల్లిలో ఒక కోటి పది లక్షలతో నిర్మించ తలపెట్టిన సొసైటీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాగా ఊట్ల చౌరస్తా నుంచి బైక్ ర్యాలీతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామ యువకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. స్థానిక సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లావణ్య నరేష్, ఉపసర్పంచ్ సంజీవ, మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ జిన్నారం మండలాధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, జిన్నారం వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

గడ్డపోతారం సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులిగిల్ల ప్రకాశం చారీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకాశం చారిని శాలువాతో సన్మానించారు. ప్రకాశం చారీ జిన్నారం మండలంలో సీనియర్ రాజకీయ నేత కావడంతో ఆయన జన్మదిన వేడుకలకు అన్ని వర్గాల వారు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులను ఆదుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం పూరిగా విస్మరించిందని.. వాళ్లని ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2009లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అప్పులు చేసి బంగారం తాకట్టు పెట్టి ప్రభుత్వానికి రూ.49000 చెల్లించారన్నారు. అనేక ఏండ్లు గడిచినా లబ్ధిదారులకు మాత్రం రాజీవ్ గృహకల్ప ఇల్లు మంజూరు చేయలేదని.. ఇది చాలా దారుణమన్నారు. పెరుగుతున్న ధరలతో ఇంటి అద్దెలు పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) నాయకులు షబ్బీర్, బాలరాజు, మల్లేశం, రాము, పంతులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులందరూ సన్నద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజురియంబర్స్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. యూనివర్సిటల్లో చదివే విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఫెలోషిప్ ఇవ్వకుండా కేంద్రం కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. విద్యను వ్యాపారీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్రలు పన్నుతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ఎస్ఎఫ్ఐ పోరాటాల్లో విద్యార్థులందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగరాణి, అర్చన, ఎస్ఎఫ్ఐ కొండాపూర్ మండల కమిటీ నాయకులు ,సాయి, దివ్యశ్రీ, సంధ్య, అనుష, నిఖిత, మానస, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో గాగిల్లాపురం మాజీ సర్పంచ్ మేక మల్లేశం, నాయకులు బండి బాలయ్య, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి గౌటి బాబేష్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి గౌటి బాబేష్ అన్నారు. సోమవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు నారాయణరావుపేట నుంచి ఇందిరాపార్క్ ధర్నాకు వెళ్తుంటే పోలీసులు ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం సరికాదన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. గ్రామాలకు వచ్చే సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సైన్ ద్వారా ఫోర్జరీ చేసిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బిట్ల శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండుకడి నరేష్, కోదాది రమేష్, బింగి యాదగిరి, అన్నగొని రాజేశం గౌడ్, బోదసు ప్రశాంత్ పాల్గొన్నారు

నవ తెలంగాణ-రామాయంపేట

గ్రామ పంచాయతీల నిధులను దారి మళ్లించారని నిరసిస్తూ హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన దీక్షకు వెళ్తున్న రామాయంపేట కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు గ్రామ పంచాయతీల నిధులను వాడుకోవడం పద్ధతి కాదని అన్నారు. ముఖ్యమంత్రి రైతుబంధు, ఇతర అవసరాల కోసం సర్పంచ్ ల నిధులు వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్పంచ్ ల నిధులను యధావిధిగా జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బోర్ర అనిల్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌లు ఉన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తలపెట్టిన ధర్నాకు కాంగ్రెస్ మండల నాయకులు తరలివెళ్లకుండా సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించి గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తులను రాజకీయంగా అణచివేయడానికి కుట్ర చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని, ఇందుకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులను పోలీసుల చేత అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్లో పెట్టడం హేయమైన చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై గ్రామ పంచాయతీ నిధులను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. నిధులు లేక సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం ప్రైవేటు అప్పులు తెచ్చి... అప్పులు కట్టలేక సర్పంచులు సతమతపడుతున్నారన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసే వరకు సర్పంచుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు.









నవతెలంగాణ-దుబ్బాక రూరల్

గ్రామ పంచాయతీ నిధులను మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ హైదరాబాద్‌లో చేపట్టిన నిరసన దీక్షకు తరలిన కాంగ్రెస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. అక్బరుపేట భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డిపేటలో సోమవారం తెల్లవారుజామున కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, సీనియర్ నాయకులు పర్శరాములను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి వెంకట్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బుల బాలా గౌడ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, వేల్పుల యాదగిరి ముదిరాజ్ లను సోమవారం ముందస్తు అరెస్టు చేసి అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

వేతన సవరణ వెంటనే చేపట్టాలి



నవతెలంగాణ-హత్నూర

వేతన సవరణ పూర్తి అయి ఐదేండ్లు గడిచిన సందర్భంగా వెంటనే నూతన వేతన సవరణ కోసం పీఆర్సీ కమిషన్లను నియమించి తగు చర్యలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఎడిట్ కమిటీ సభ్యులు పి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చింతల్ చెరువు, సిరిపురం, దౌల్తాబాద్, పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రమోషన్లు లేక ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించలేకపోతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రమోషన్లు బదిలీలు షెడ్యూల్ను విడుదల చేయాలన్నారు. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి అరుణ శ్రీ, మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అన్ని సబ్జెక్టుల్లో ఇంటర్నల్ ఛాయిస్ అని విభాగాల్లో ఇవ్వాలని.. ఫిజికల్ సైన్స్ బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఒకే రోజుల్లో కాకుండా వేరువేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల తొలిమెట్టు కార్యక్రమాలకు మండల జిల్లా బోధన అభ్యాసన పీఎల్ఎం మేళాల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలనిన్నారు. మండల కార్యదర్శిలు రామరాజు, భీమ్రావు, నాయకులు శివశంకర్, గోపాల్, నర్సింలు, లీలాకుమారి, మధు, మాధవి, వెంకటేశ్వర్లు, తిరుపతి, గీతమాలిని తదితరులు పాల్గొన్నారు.

భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 6 నెలల వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాల కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా.. పైగా వచ్చే కనీస వేతనం రూ.7000ను కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న 6నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయంలో సూపరింటెండెంట్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గోవర్ధన్, రాములు, అజయ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కొన్యాల గ్రామానికి చెందిన జుట్టు మహిపాల్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతనికి మత్స్యశాఖ నుంచి రూ.5 లక్షలు మంజూరు కాగా.. ఆ చెక్కును మృతుని భార్య జుట్టు ప్రమీలకు, బాధిత కుటుంబ సభ్యులకు టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దానంపల్లి సత్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పండుగ నారాయణ సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మత్స్య కార్మికులు ఏదైనా ప్రమాదం జరిగితే సంఘంలో మెంబర్షిప్ తీసుకుని వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. చెక్కు పంపిణీ చేసిన వారిలో సంఘం కార్యదర్శి వెంకటేశం, డైరెక్టర్లు యాదగిరి, మానయ్య సహదేవ్, గోపాల్, వీరేశం, శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవసేవ



నవతెలంగాణ-జహీరాబాద్

మానవసేవయే మాధవ సేవగా భావించి.. ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించినట్టు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మారంమార్ కల్పన, మడం పద్మలు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని యూపీఎస్ నెంబర్ 4 ప్రభుత్వ పాఠశాలలోని 149 మంది విద్యార్థులకు సోమవారం నోటు బుక్కులు, కంపాక్స్ బాక్సులు, నీటి బాటల్స్, పాఠశాల బ్యాగులను పంపిణీ చేశామన్నారు. దీంతోపాటు చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలన్న లక్ష్యంతో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. మునుముందు కూడా నిరుపేదలు నివసించే ప్రాంతాలను గుర్తించి అక్కడ కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల లోనే నాణ్యమైన విద్యతోపాటు నిరుపేద విద్యార్థులు ఉంటారన్న లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి ఆయా పాఠశాలలలో దశల వారీగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయిం చామని తెలిపారు. పాఠశాల తెలుగు, ఉర్దూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తారాబాయి, సబ్ నూర్ లతోపాటు ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు నవనీత, అనురాధ, సుహాసిని, వందన, సరస్వతి, దివ్య, స్వప్న, వాసవి, స్వర్ణల త, ఉపాధ్యాయులు రమేష్, అనంతయ్య, విజయలక్ష్మి, మహమ్మదీ బేగం, సుజాత, రాములు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





నవ తెలంగాణ- రామాయంపేట

ధనుర్మాసంలో ప్రారంభమయ్యే ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి రామయంపేట వేంకటేశ్వర ఆలయం, కోదండరామ ఆలయంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండి, రాష్ట్రం శశ్యా శ్యామలం కావాలని దేవుని కోరుకున్నట్టు ఆమె తెలిపారు. అలాగే ప్రభుత్వం కూడా అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తుందని, దేవుని ఆశీస్సులతో పంటల సమద్ధిగా పండి అందరు బాగుండాలని ఆకాంక్షించారు. యాసంగిలో పంటలు బాగా పండాలని ప్రతి చివరి వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రామాయంపేట అభివద్ధి కోసం 9 కోట్లు కేటాయించడంతోపాటు మెయిన్ రోడ్డు డివైడర్ల నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు వెడల్పు వల్ల వ్యాపార సముదాయాల అభివద్ధితోపాటు పట్టణ అభివద్ధి కూడా జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కౌన్సిలర్లు గ జవాడ నాగరాజు, దేమే యాదగిరి, నాయకులు దేవుని రాజు, కన్నాపురం కష్టా గౌడ్, బాలు, మరుకు దత్తు సగర తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం ఉదయం నాలుగు గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభించారు. సుమారు నాలుగువేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు కిలోమీటర్ దూరం వరకు క్యూ కట్టారు. ప్రథమ దర్శనాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రధాన అర్చకులు శేషాచార్యులు, పరిచారక స్వామి మూర్తి, రాజస్వామిలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ-కొమురవెల్లి

చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను కొమరవెల్లి మల్లన్న ఆలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లాద్రి అంజిరెడ్డి, జంగని రవి, శిక నర్సింహులు, కొయ్యడ కనకయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.